మెదక్ టుడే
సోమవారం, 05 జనవరి 2026

# మైనంపల్లి హనుమంతరావు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రజనకు ప్రవీణ్ కుమార్ పలువురు నాయకులు

**చేగుంట జనవరి 4 మెదక్ టుడే న్యూస్** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకి తన గృహమునందు నూతన సంవత్సరాలు తెలిపిన చేగుంట మాజీ ఏఎంసీ చైర్మన్, వడియారం మాజీ సర్పంచ్ రజనకు ప్రవీణ్ కుమార్,జంగాయి సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డి, కళ్యాణ మస్తు కాన్ఫిడెన్సీ ఇన్సూరెన్స్ సర్వీసెస్ అడ్వైజర్ సర్గం సిద్ధిరాములు కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపినారు. రజనకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తన సొంత గ్రామమైన వడియారం గ్రామానికి,చేగుంట మండలానికి అభివృద్ధి కి, డిగ్రీ కాలేజీ , స్టేడియం కు నిధులు ఇప్పించాలని హనుమంతరావు ని కోరినట్లు తెలిపిన రజనకు ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# ఎంపీ రఘునందన్ రావుని కలసిన పొలంపల్లి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి





**చేగుంట జనవరి 4 మెదక్ టుడే న్యూస్** హైదరాబాదులో మెదక్ ఎంపీ నివాసంలో పోలంపల్లి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి గ్రామ అభివృద్ధి కోసం ఎంపీ రఘునందన్ రావు కలువడం జరిగింది.ఎంపీ మాట్లాడుతూ మీ గ్రామానికి పొలంపల్లి చౌరస్తా నుండి రెడ్డిపల్లి వడ్డరి కాలనీ వరకు రోడ్డును నిర్మాణం చేయడానికి, మరియు గ్రామ రైతులకు మినీ గోదాం, ఓపెన్ జిమ్, గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, పొలంపల్లి గ్రామానికి సోలార్ వీధి దీపాలను త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి,పొలంపల్లి బిజెపి సీనియర్ నాయకులు గరిగే గణేష్ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిసిన సంద్రుగు సతీష్,వార్డు సభ్యులు



**చేగుంట జనవరి 4 మెదక్ టుడే న్యూస్** చేగుంట పట్టణంలోని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ పథకంలో బాగంగా ప్రభుత్వం సంక్షణ్ చేసిన ఇండ్ల లబ్ధిదారులను నేరుగా వెళ్లి వారిని కలిసి త్వరగా నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం ఇచ్చిన ఇలాంటి సువర్ణ అవకాశంను నిరుపేదలు వినియోగించుకోవాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు,ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంద్రుగు సతీష్,వార్డు సభ్యులు ఆకుల సుఖేందర్,తలారి లింగం,నవీన్ కుమార్, స్టాలిన్ నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# వెలిమెలఉవిద్యుత్‌నగర్‌లను తెల్లాపూర్ డివిజన్‌లోనే కొనసాగించాలి

**తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష**

**రామచంద్రపురం జనవరి :04(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వెలిమెల, న్యూ ఎంఐజీ విద్యుత్‌నగర్ కాలనీలను తెల్లాపూర్ డివిజన్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు భారీగా ఆందోళనకు దిగారు. విద్యుత్‌నగర్‌లో నిర్వహించిన ఈ రిలే నిరాహార దీక్షకు తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి నాయకత్వం వహించారు.వెలిమెలను ముత్తంగిలోకి, న్యూ ఎంఐజీ విద్యుత్‌నగర్‌ను భారతి నగర్ డివిజన్‌లో కలపాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. తెల్లాపూర్‌కు సమీపంలో ఉన్న ఈ ప్రాంతాలను ఇతర డివిజన్లలో విలీనం చేయడం వల్ల పరిపాలనా సమస్యలు, ప్రజలకు అనవసర ఇబ్బందులు తలెత్తుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ, పరిపాలనా సౌలభ్యం, ప్రజల అవసరాలు, భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వెలిమెల, విద్యుత్‌నగర్ ప్రాంతాలను తెల్లాపూర్ డివిజన్‌లోనే కొనసాగించాలని స్పష్టం చేశారు. సర్కిల్ కార్యాలయాన్ని కూడా తెల్లాపూర్‌లోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి ఏకపక్షంగా తీసుకున్న ఈ తికమక నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రిలే నిరాహార దీక్షను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకూ వెనుకాడబోమని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పట్టించుకోకపోతే భవిష్యత్తులో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు కోల్పోవడం ఖాయమని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ రాములు, మాజీ కౌన్సిలర్లు,లచ్చిరామ్, బాబుజీ, శ్రీశైలం ,నాగరాజు,రవీందర్ రెడ్డి

- కుమార్ యాదవ్,?ఉమేష్,
- దేవేందర్ యాదవ్, బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు ?బుచ్చిరెడ్డి, మాజీ పి.ఏ.సి.ఎస్ చైర్మన్
- మధుసూదన్, డైరెక్టర్
- యు. రవి – ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎం ఐ జి పెద్దలు మరియు అసోసియేషన్ సభ్యులు
- యాదగిరి రావు, మాజీ అధ్యక్షుడు
- బాలయ్య, మాజీ అధ్యక్షుడు
- యాదగిరి, మాజీ ప్రధాన కార్యదర్శి





- సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు
- సాగర్, మాజీ వార్డు మెంబర్
- దివాకర్ రెడ్డి, టెలికాం బోర్డు

దచారి,రనీజ,రనిజ,రాములు,ఆనంద్,ప్రభాకర్,షానవాజ్,
- సంతోష్ పాల్గొన్నారు.

# అసెంబ్లీలో తిట్టుకోవడానికే పరిమితం : ఎంపీ రఘునందన్ రావు ధ్వజం

**పటాన్‌చెరు: జనవరి 04 (మెదక్ టుడే)న్యూస్ ప్రతినిధి**


రాష్ట్ర శాసనసభ వేదికగా పాలమూరు ఎత్తిపోతల పథకం, కృష్ణా జలాలపై జరుగుతున్న చర్చ కేవలం ఒకరినొకరు తిట్టుకోవడానికే పరిమితమైందని, ప్రజలకు కావాల్సిన పరిష్కారాలు దొరకడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా విమర్శించారు. ఆదివారం పటాన్‌చెరులోని ఐబీ గెస్ట్ హౌజ్‌లో నిర్వహించిన బీజేపీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి ఇతర నేతలు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రఘునందన్ రావు మాట్లాడుతూబీఆర్ఎస్, కాంగ్రెస్ – ఒకే నాణానికి రెండు పార్శ్వాలుఃపాలమూరు, కృష్ణా జలాల విషయంలో అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పార్టీలకు స్పష్టమైన విజన్ లేదు. ఈ రెండు పార్టీలు నాణానికి బొమ్మ–బొరుసు లాంటివి. అసెంబ్లీలో మంత్రులు, ప్రతిపక్ష నేతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు తప్ప, సమస్యను పరిష్కరించడం లేదు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఢిల్లీలో సంతకాలు చేసిన పత్రాలే ఇందుకు సాక్ష్యం.పాలమూరు జిల్లా దశాబ్దాలుగా వలసల జిల్లాగా మిగిలిపోయింది. ఆ జిల్లా బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏదో చేస్తారని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. పదేళ్ల కేసీఆర్ పాలనలోనూ, ఇప్పుడు జరుగుతున్న కాంగ్రెస్ పాలనలోనూ పాలమూరుకు ఒరిగింది ఏమీ లేదు. వ్యక్తిగత దూషణలు మాని, సబ్జెక్టుపై చర్చించాలని డిమాండ్ చేస్తున్నాం.?బీజేపీతోనే న్యాయం – ఃప్రతి చేనుకు నీరుః?దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం ద్వారా ఃప్రతి చేనుకు నీరు – ప్రతి చేతికి పనిః అనే లక్ష్యంతో బీజేపీ పనిచేస్తోంది. తెలంగాణలో రెండు పార్టీల సీఎంలు ప్రజలను మోసం చేశారు. వచ్చే రెండేళ్లలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. పాలమూరు ప్రజలకు న్యాయం చేసేది కేవలం బీజేపీ మాత్రమే. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, రాజశేఖ ర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం**





**పటాన్చెరు జనవరి: 04 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కాలనీ వాసులు, మల్లన్న స్వామి ఆలయ కమిటీ మెంబర్స్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

